క్లుప్తంగా

వైభవంగా రథోత్సవం



ఇందుకూరుపేట: మైపాడులోని అన్నపూర్ణాంబ సమేత ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత ఆదిదంపతులను విశేషంగా అలంకరించి రథంపై కొలువుదీర్చి రథోత్సవం నిర్వహించారు. భక్తులు శివనామస్మరణతో రథాన్ని లాగుతు పరవశించారు. మేళతాళాల నడుమ రథంపై ఊరేగుతూ వస్తున్న ఆదిదంపతులకు భక్తులు తమ వాకిళ్లలో ముగ్గులు వేసి స్వాగతం పలికారు. కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి అశ్వ వాహనోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కనుపూరు సురేంద్రబాబు, ఈఓ తాత శ్రీనివాసరావు,ధర్మకర్తలు ఉడతా సుజిత, కూనంగారి రాజమ్మ, తోట సుధీర్, సంగం శ్రీనివాసులు, కొరుటూరు అశ్విని, కొమరిక పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేపట్నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

కొడవలూరు: స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు గ్రంథాలయాధికారిణి కే రాజేశ్వరి శనివారం తెలిపారు.జూన్ 11వ తేదీ వరకు సాగే వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీవారికి పల్లకిసేవ

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్లోని శ్రీలక్ష్మీగోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత దేవదేవేరులకు విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు.

నేడు పోలేరమ్మ విగ్రహ పత్రిష్ట

బుచ్చిరెడ్డిపాళెం: దామరమడుగు పంచాయతీ పరిధిలోని పల్లిపాళెంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో విగ్రహ పత్రిష్ట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు వివరించారు.

సమగ్ర వివరాలు నమోదు చేయాలి



కొడవలూరు: పొదుపు గ్రూపుల, సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో సమగ్రంగా నమోదు చేయాలని రిసోర్స్‌పర్సన్ కే.ఉదయ్‌కుమార్ సూచించారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో పొదుపు సభ్యులకు లోకోస్ యాప్‌పై శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యాప్‌లో వివరాల నమోదులో పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎం ఎస్ రుక్మిణి, సంఘమిత్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటీశ్వరమ్మ, సుశీల, కోశాధికారి ప్రవీణ, సీసీలు మమత, శోభ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపడి వ్యక్తి మృతి



రమేష్ మృతదేహం

పొదలకూరు: మండలంలోని నావూరు గ్రామంలో పిడుగుపడి వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన అబ్బూరి రమేష్(40) గేదెలు మేపుకొనేందుకు సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. సాయంత్రం 3 గంటల సమయంలో వర్షం కురవగా అదే సమయంలో రమేష్‌పై పిడుగు పడి అక్కడికక్కడే మృతిచెందాడు. రమేష్‌కు భార్య, నాలుగేళ్ల కుమార్తె ఉన్నారు. రమేష్ మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

రేపట్నుంచి శిక్షణ

నెల్లూరు (టౌన్): గొలగమూడిలోని వెంకయ్యస్వామి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి గణిత రిసోర్స్ పర్సన్ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నుంచి నిర్వహించనున్నామని డైట్ ప్రిన్సిపల్ రమేష్ పేర్కొన్నారు. గొలగమూడిలోని ఆశ్రమ పాఠశాలను శనివారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కోర్సు డైరెక్టర్‌గా డీఈఓ గంగాభవాని వ్యవహరించనున్నారని చెప్పారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 60 మంది గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శిక్షణకు హాజరుకానున్నారని వెల్లడించారు. సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఏఎంఓ సుధీర్‌బాబు, డైట్ సీనియర్ అధ్యాపకుడు బాలాజీరావు, డైట్ ఉపన్యాసకులు బోయదాస్, విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

‘సిట్’తో చంద్రబాబు అక్రమాలు వెలుగులోకి



కృష్ణపట్నంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి కాకాణి

● మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు: సీఎం చంద్రబాబు తన పాలనలో చేసిన అవినీతి, అక్రమాలు సిట్ దర్యాప్తులో వెలుగులోకి రానున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కృష్ణపట్నం సచివాలయం పరిధిలో రెండోరోజైన శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు రాజధాని ప్రాంతంలో తన బినామీలతో భూములు కొల్లగొట్టిన వ్యవహారంపై సిట్ దర్యాప్తునకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు.గతంలో సిట్ దర్యాప్తుపై చంద్రబాబు హైకోర్టు నుంచి తెచ్చుకున్న స్టేను సుప్రీంకోర్టు పక్కనపెట్టిన విషయాన్ని మంత్రి కాకాణి గుర్తుచేశారు.

రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు

రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబు హైకోర్టు ద్వారా అడ్డుకున్నారని మంత్రి కాకాణి గుర్తుచేశారు. రాజధాని ప్రాంతంలో పేదలకు నివేశన స్థలాల పంపిణీకి న్యాయస్థానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమన్నారు. రాజధాని ప్రాంతంలో పేదల సొంతింటి కల నెరవేరాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం సాకారమవుతోందన్నారు. ఈ సందర్భంగా కావలి దళితవాడలో ఆర్వో ప్లాంటును మంత్రి ప్రారంభించారు. గ్రామానికి సంబంధించిన రోడ్డును త్వరలో పూర్తి చేస్తామన్నారు. ముత్తుకూరు మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ వజ్రమ్మ, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, నాయకులు పెద్దపాళెం సుబ్బయ్య, పసుపులేటి గోవిందు, రాగాల కోదండ రామయ్య, సీపారెడ్డి రామమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో పంట నష్ట నివారణ



చిట్టేపల్లిలో మిర్చి పంటను పరిశీలిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

పొదలకూరు : రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అకాల వర్షాలతో తలెత్తే పంటల నష్టాన్ని నివారించవచ్చని గుంటూరు ఉద్యాన శాఖ కమిషనరేట్ అధికారి కే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. చిట్టేపల్లిలో మిర్చి పంటను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం సుబ్బారెడ్డితో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురిసే అకాల వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లుతుందన్నారు. రైతులు వర్షం కురిసిన వెంటనే పొలాల్లోని నీటిని బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వర్షాలు ఆగే వరకు జిల్లాలోనే ఉంటానని, ఎక్కడ నష్టం వాటిల్లినా పంటలను పరిశీలిస్తానని తెలిపారు. అనంతరం రాధయ్య అనే రైతు అడిగి మిర్చి పంట సాగు వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట పొదలకూరు ఉద్యాణ అధికారి ఆనంద్ ఉన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



కొడవలూరు: అధికారులకు సూచనలు ఇస్తున్న జెడ్పీ సీఈఓ చిరంజీవి

కొడవలూరు: ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలని జెడ్పీ సీఈఓ బీ చిరంజీవి సూచించారు. కొడవలూరు మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అత్యవసర పనుల్లో జాప్యం జరుగకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం, ఈఓపీఆర్డీ వీ నాగరాజు, తదితరులు ఉన్నారు.

కోవూరు(విడవలూరు): సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలందించాలని జెడ్పీ సీఈఓ చిరంజీవి సూచించారు. పార్లపల్లి సచివాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన సేవలను సకాలంలో అందించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం,సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నేడు మంత్రి కాకాణి పర్యటన

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వగ్రామమైన తోడేరుకు ఆదివారం రానున్నట్లు మాజీ సర్పంచ్ ఏనుగు శశిధర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం తండ్రి కాకాణి రమణారెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పాల్గొంటారని చెప్పారు. అనంతరం 11 గంటలకు తోడేరు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. కాగా సాయంత్రం 6.30 గంటలకు పొదలకూరులో తండ్రి కాకాణి రమణారెడ్డి విగ్రహాన్ని మంత్రి కాకాణి ఆవిష్కరిస్తారని ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తుల కలకలం

బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీలో శనివారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కలకలం సృష్టించారు. స్థానికుల వివరాల మేరకు..బుచ్చిరెడ్డిపాళెంలో ఇద్దరు వ్యక్తులు తాయత్తులు కడుతామని చెబుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ నగదు వసూలు చేయసాగారు. వారి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో స్థానికులు పట్టుకున్నారు. వారి నుంచి సమాచారం సేకరించేలోగా ఓ వ్యక్తి పరారయ్యాడు. దీంతో మరింత అనుమానంతో మరో వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో తాయత్తులు విక్రయించే వారిగా తేలడంతో వదిలివేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

● కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట: ‘ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకోవడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లేబూరు, నాగరాజుతోపు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేలు నేరుగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వారికి అందించిన సంక్షేమ ఫలాలను వివరించడం దేశంలోనే తొలిసారని, ఇదొక చరిత్ర అని పేర్కొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నమ్మి వైఎస్ జగన్‌కు ప్రజలు పట్టాభిషేకం చేశారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా సీఎంగా బాధ్యతలు చేపట్టగానే నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, విమర్శలు చేసినా, ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్‌కు మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

కుటుంబ సభ్యుల్లో ఒకరిగా..

ఎమ్మెల్యేగా కాకుండా కుటుంబ సభ్యుడిలా ప్రజలతో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కలిసిపోతున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం సీఎం వైఎస్ జగన్‌ను రాబోవు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, డీసీఎమ్మెస్ డైరెక్టర్ గునుపాటి సురేష్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ జయలక్ష్మి, నేతలు బట్టేపాటి నరేంద్రరెడ్డి, కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, ఉడతా వెంకటశేషయ్య, దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాబయ్య, కృష్ణమనాయుడు,సదాశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

● నెల్లూరు ఆర్డీఓ మలోల



మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు

బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడలో కొలువైన మల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని నెల్లూరు ఆర్డీఓ మలోల సూచించారు. జొన్నవాడలోని పర్యాటక శాఖ అతిథిగృహంలో కామాక్షితాయి ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు అధ్యక్షతన బ్రహ్మోత్సవాల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, మరుగుదొడ్లు, తదితర వసతులు కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ప్రధానంగా కల్యాణోత్సవం, రథోత్సవానికి భక్తులు ఎక్కువగా తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు నందకుమార్, శివకుమార్, ఎంపీపీ శ్రీనివాసులు, కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

‘పది’లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా



మనుబోలు: మడమనూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



కోవూరు బాలికోన్నత పాఠశాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి స్వీటు తినిపిస్తున్న హెచ్‌ఎం

పొదలకూరు : ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. పట్టణంలోని డీఎన్నార్ జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 16 మంది విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 145 మంది పరీక్షలు రాయగా, తెలుగు మీడియంలో 45, ఇంగ్లీష్ మీడియంలో 40 మంది ఉత్తీర్ణత సాధించారు. 59 శాతం ఉత్తీర్ణ సాధించినట్టు హెచ్‌ఎం పెర్సిస్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయునులు అభినందించారు.

పదిలో మెరిసిన బాలికలు

ముత్తుకూరు: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని విద్యార్థినులు మెరిసారు. ఉత్తమ ఫలితాలను సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్ 50 శాతం, బ్రహ్మదేవి జెడ్పీ హైస్కూల్ 83 శాతం, ఎంపీపాళెం జెడ్పీ హైస్కూల్ 71 శాతం, డమ్మాయపాళెం జెడ్పీ హైస్కూల్ 57 శాతం, ఈపూరు వెంకనపాళెం హైస్కూల్ 39 శాతం, కృష్ణపట్నం హైస్కూల్ 48 శాతం, ముత్తుకూరు గురుకుల పాఠశాల 57 శాతం మార్కులు సాధించాయి. పిడతాపోలూరు రత్నం హైస్కూల్ 100 శాతం, నేలటూరులోని డీఏవీ స్కూల్ 92 శాతం, సీవీఆర్ హైస్కూల్ 90 శాతం, వీబీఆర్ హైస్కూల్ 98 శాతం, శ్రీచైతన్య హైస్కూల్ 91 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

‘పది’లో మిశ్రమ ఫలితాలు

తోటపల్లిగూడూరు: మండలంలోని పదోతరగతి విద్యార్థులు 56 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి చిన్నచెరుకూరు, ఈదూరు, తోటపల్లిగూడూరు పరీక్ష కేంద్రాల్లో 373 మంది పరీక్షలు రాయగా, 210 మంది ఉత్తీర్ణులయ్యారు. చిన్నచెరుకూరు జెడ్పీహెచ్‌ఎస్ 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 12 మంది పరీక్షలకు హాజరవగా, 12 మంది ఉత్తీర్ణులయ్యారు. వరిగొండ ఉన్నత పాఠశాలలో 30 మంది పరీక్షలు రాయగా, 22 మంది ఉత్తీర్ణులయ్యారు. 73 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. చెన్నపల్లిపాళెం ఉన్నత పాఠశాలలో 115 మంది పరీక్షలు రాయగా, 53 మంది ఉత్తీర్ణులయ్యారు. 46శాతం ఉతీర్ణత శాతం నమోదైంది. ఈదూరు ఉన్నతపాఠశాలలో 61 మంది పరీక్షలు రాయగా, 28 మంది ఉత్తీర్ణులయ్యారు. 46 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. తోటపల్లిగూడూరు ఉన్నత పాఠశాలలో 79 మంది పరీక్షలు రాయగా, 29 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 37 శాతం ఉత్తీర్ణత శాతంతో మండలంలో ఆఖరి స్థానంలో నిలిచింది. కోడూరు సాంఘీక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాలలో 76 మంది పరీక్షలు రాయగా, 66మంది ఉత్తీర్ణులయ్యారు. 87శాతం ఉత్తీర్ణత శాతం సాధించింది.

మనుబోలులో 67 శాతం ఉత్తీర్ణత

మనుబోలు: పదోతరగతి ఫలితాల్లో మనుబోలు మండలం 67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శేషాద్రి వాసు తెలిపారు. మనుబోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 49 శాతం, బాలికల పాఠశాల 68 శాతం , బద్దెవోలు జెడ్పీహెచ్‌ఎస్ 63 శాతం, మడమనూరు జెడ్పీహెచ్‌ఎస్ 70 శాతం, వీరంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ 72 శాతం, అక్కంపేట జెడ్పీహెచ్‌ఎస్ 64 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

వెంకటాచలంలో 58శాతం ఉత్తీర్ణత

వెంకటాచలం: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు 58శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 194 మంది తెలుగు, 211 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో తెలుగు మీడియంలో 71 మంది, ఇంగ్లీషు మీడియంలో 162 మంది ఉత్తీర్ణులయ్యారు. గొలగమూడిలోని మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో 77 మందికి గానూ, 74 మంది (96 శాతం), ఆశ్రమ గిరిజన బాలికోన్నత పాఠశాలలో 60 మందికి గానూ, 42 మంది (70 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

కోవూరు: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారని హెచ్‌ఎం నరసింహమూర్తి తెలిపారు. మొత్తం 150 మంది పరీక్షలకు హాజరవగా, 91 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. 20 మంది ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లాస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించారు.

ఇందుకూరుపేటలో 73శాతం ఉత్తీర్ణత

ఇందుకూరుపేట: మండలంలోని పదో తరగతి విద్యార్థులు 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈఓ జయంత్‌బాబు తెలిపారు. పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35 మంది పరీక్షలకు హాజరవగా 27 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ముదివర్తిపాళెం జెడ్పీహెచ్‌ఎస్‌లో 41 మందికి గానూ 24 మంది, గంగపట్నం జెడ్పీహెచ్‌ఎస్‌లో 30 మందికి గానూ 26 మంది, మైపాడు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 12 మందికి గానూ ఏడుగురు, నరసాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో 66 మందికి గానూ 41 మంది, కొమరిక జెడ్పీహెచ్‌ఎస్‌లో 33 మందికి గానూ 29 మంది, ఆదెమ్మసత్రం జెడ్పీహెచ్‌ఎస్‌లో 35 మందికి గానూ 31 మంది, ఇందుకూరుపేట బాలికోన్నత పాఠశాలలో 14 మందికి గానూ 12 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందుకూరుపేట ఎంకేఆర్‌లో 19 మందికి గానూ 12 మంది, ఏపీటీడబ్ల్యూలో 13 మందికి గానూ ఏడుగురు, కొత్తూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 75మందికి గానూ 57 మంది, ఇందుకూరుపేటలో 13 మందికి గాను 7 మంది ఉత్తీర్ణులు అయినట్లు హెచ్‌ఎం తెలిపారు.



పొదలకూరు: ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినికి స్వీటు తినిపిస్తున్న తల్లి

కొడవలూరు: మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 304 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవగా, 182 మంది ఉత్తీర్ణత సాధించారు. 60 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ వసంతకుమారి తెలిపారు. కొడవలూరు జెడ్పీహెచ్‌ఎస్ 83 శాతం, నార్తురాజుపాళెం జెడ్పీహెచ్‌ఎస్ 42 శాతం, యల్లాయపాళెం జెడ్పీహెచ్‌ఎస్ 57 శాతం, గండవరం జెడ్పీహెచ్‌ఎస్ 43 శాతం, కొత్తవంగల్లు జెడ్పీహెచ్‌ఎస్ 72 శాతం, రెడ్డిపాళెం జెడ్పీహెచ్‌ఎస్ 60 శాతం, కొడవలూరు గిరిజన గురుకులం 72 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ఆమె వివరించారు.

బుచ్చిరెడ్డిపాళెంలో 62 శాతం ఉత్తీర్ణత

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని పదోతరగతి విద్యార్థులు 62.85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ దిలీప్ తెలిపారు. రేబాల జెడ్పీహెచ్‌ఎస్ 54, దామరమడుగు జెడ్పీహెచ్‌ఎస్ 45, బుచ్చిరెడ్డిపాళెం డీఎల్‌ఎన్నార్ పాఠశాల 55, బాలికోన్నత పాఠశాల 72, పెనుబల్లి జెడ్పీహెచ్‌ఎస్ 56, మినగల్లు జెడ్పీహెచ్‌ఎస్ 50 శాతం ఉత్తీర్ణత సాధించాయని ఆయన వివరించారు.